నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 30 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 30, 2023 | PEDDAPALLI | పేజీలు : 8 PAGES

## ఓటేద్దాం రండి



ఓటు.. మన చేతిలో వజ్రాయుధం. ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్రహ్మాస్త్రం. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి ఇదే శక్తివంతమైన ఆయుధం. అదే మెరుగైన సమాజానికి బాటలు వేస్తుంది. మీ, మీ పిల్లల భవిష్యత్తు నిర్ణయిస్తుంది. ఇప్పుడా అస్త్రం సంధించే సమయం ఆసన్నమైంది. ఓటరు మహాశయులారా ఈ రోజు మీదే. మీకు మేలుచేసిందెవరో ఆలోచించండి. ఆగమాగం కాకుండా విచక్షణతో ఓటు వేయండి.



ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు, ఓటర్ల సంఖ్య వివరాలు

| నియోజకవర్గం | అభ్యర్థులు | ఓటర్ల సంఖ్య |
|---|---|---|
| కరీంనగర్ | 27 | 3,55,054 |
| చొప్పదండి | 14 | 2,32,990 |
| మానకొండూర్ | 10 | 2,21,613 |
| హుజూరాబాద్ | 22 | 2,49,558 |
| హుస్నాబాద్ | 19 | 2,42,177 |
| జగిత్యాల | 15 | 2,31,468 |
| కోరుట్ల | 15 | 2,40,855 |
| ధర్మపురి | 15 | 2,26,880 |
| పెద్దపల్లి | 17 | 2,54,266 |
| రామగుండం | 23 | 2,21,019 |
| మంథని | 21 | 2,36,442 |
| సిరిసిల్ల | 21 | 2,44,426 |
| వేములవాడ | 16 | 2,22,251 |



పెద్దపల్లి: పోలింగ్ సామగ్రిని సరి చూసుకుంటున్న సిబ్బంది




పెద్దపల్లి: పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్‌లో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

# నేడే పోలింగ్

..2లో

అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఉదయం 7 నుంచి సాయంత్రం 5దాకా పోలింగ్

## మంథనిలో సాయంత్రం 4 గంటల వరకే

- జిల్లా పరిధిలోని మూడు అసెంబ్లీ స్థానాల బరిలో 61 మంది అభ్యర్థులు
- జిల్లాలో 7,11,727 మంది ఓటర్లు
- జిల్లావ్యాప్తంగా 838 కేంద్రాలు
- కొత్త ఓటర్ల కోసం నియోజకవర్గానికో పోలింగ్ కేంద్రం
- మొత్తం 289 సమస్యాత్మక కేంద్రాలు
- విధుల్లో సుమారు 9వేల మంది సిబ్బంది

**3న ఓట్ల లెక్కింపు**

అసెంబ్లీ సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. నేడు జరిగే ఎన్నికల సమరానికి జిల్లా యంత్రాంగం రెడీ అయింది. పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ నిర్వహిస్తారు. మంథనిలో మాత్రం సాయంత్రం 4 గంటలకే ముగిస్తారు. మొత్తంగా 838 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని బుధవారమే పంపారు. జిల్లాలో 115 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. మూడు నియోజకవర్గాల పరిధిలో 61 మంది అభ్యర్థులు బరిలోకి దిగగా, 7,11,727 మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఎన్నికల నిర్వహణకు 9వేల మంది సిబ్బంది, అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా కొత్త ఓటర్ల కోసం మూడు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నారు.

-పెద్దపల్లి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)

# తిన్న రేవును తల్వాలె

..మధ్యపేజీలో

**• మంచి చేసినోళ్లను మేం మర్చిపోం • నాడు అరిగోస పడ్డం.. నేడు సంబురంగా ఉన్నం • కేసీఆర్‌తోనే మా జీవితాలు బాగుపడ్డయ్ • 24 గంటల కరెంట్‌తో మా కష్టాలు తీరినయ్ • ధరణి పోర్టల్ తో భూ వివాదాలు పోయినయ్ • కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకటి రోజులొస్తయ్ • మాకు అండగా నిలిచిన కేసీఆర్ వెంటే ఉంటం • స్పష్టం చేసిన జిల్లా రైతులు**

కాంగ్రెస్ పాలనల ఎవుసందారులు మస్తు గోసపడ్డరు. ఎవరు పట్టించుకోక చావుదుఃఖం చూసిన్రు. నాకు మూలసాల శివారుల రెండెకారులుంటే, అది ఒక్క వానకాలంలనే పండేది. అది కూడా చివరిదాకా నమ్మకమే ఉండకపోయేది. యాసంగిలనైతే బీడే ఉండేది. బాయి తవ్వినా ప్రయోజనం లేకుండె. సక్కగ కరెంట్ లేకుండె. నీళ్లు లేకుండె. పంట కండ్ల ముందే ఎండుతున్నా ఏం చేయలేక కండ్లనీళ్లు పెట్టుకున్నం. కానీ, తెలంగాణ అచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ మాకు అంతా మంచి చేస్తున్నడు. రైతుబంధుతో పెట్టుబడి బాధలు తీర్చిండు. 24 గంటల కరెంట్ ఇస్తున్నడు. ఇప్పుడిప్పుడే సంతోషంగా ఎవుసం జేసుకుంటున్న. రెండు పంటలు మంచిగా పండిత్తున్న. ధరణి తెచ్చి మా భూములకు రక్షణ కల్పించిండు. గింత మంచిగున్న టైంల మళ్ల కాంగ్రెసోళ్లు అచ్చి అడ్డంపొడుగు మాట్లాడుతున్నరు. మూడు గంటల కరెంట్ సాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్రు. ధరణి ఎత్తేస్తమంటున్రు. ఇప్పుడే గిట్ల ఆగం పట్టిస్తున్నరు. కానీ, మేం మాత్రం వాళ్లను నమ్మనే నమ్మం. నమ్మితే మళ్ల చీకటి రోజులు తెస్తరు. రైతుల బతుకులు ఆగం చేస్తరు. అయినా రైతులు మంచి చేసినోళ్లను ఎట్ల మరిచిపోతరు. తిన్న రేవును కచ్చితంగా తలుస్తరు. అండగా నిలిచిన కేసీఆర్ వెంటే నడుస్తరు.



- పోతుల లక్ష్మయ్య, మూలసాల, (పెద్దపల్లిటౌన్)

# స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

- పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దు
- దివ్యాంగుల కోసం ర్యాంపులు, ట్రైసైకిళ్లు ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



జ్యోతినగర్: డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్